క్లుప్తంగా

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సీఎస్‌టీఎస్ డిగ్రీ కళాశాలలో వాలీబాల్ విజేతలను అభినందిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కళాశాల మహిళా వాలీబాల్ టోర్నమెంట్‌లో చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు సత్తాచాటి మొదటి స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. జనవరి 7వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణ జోన్ టోర్నమెంట్‌కు నలుగురు విద్యార్థులు కె.జయశ్రీ, బి.డిల్లీస్వరి, ఎమ్.నాగతులసి, వి.ప్రవల్లిక ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ నిట్టా వినయ్‌కు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

కామవరపుకోట: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని తహసీల్దార్ గద్దం ఎలీసా అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటివారిపట్ల దయా, కరుణ కలిగి ఉండాలని, సన్మార్గంలో నడుస్తూ సాటివారికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోండి



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

చింతలపూడి: స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 19వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ పాండే శనివారం సందర్శించారు. ఆయన ఎన్‌సీసీకి చెందిన రికార్డులను తనిఖీ చేశారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం పనితీరు పట్ల అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే సర్టిఫికెట్ ఎగ్జామినేషన్‌కు సిద్ధంగా ఉండాలన్నారు. క్యాడెట్లు సమాజ సేవ, దేశ రక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారిణి లెఫ్టినెంట్ జి జీవన్ మౌనిక, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎంజీకే నరేంద్ర కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నారసింహునికి స్వర్ణ శేష, గరుడ వాహనాల బహూకరణ



స్వర్ణ శేష వాహనంపై కోవెల ఉత్సవం

ద్వారకాతిరుమల: ఐఎస్ జగన్నాథపురంలోని సుందరగిరిపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి హైదరాబాద్‌కు చెందిన కొచ్చర్ల కోట సత్య వెంకట లక్ష్మీ నరసింహ గురూజీ శనివారం రెండు స్వర్ణ తాపడంతో తయారు చేయించిన వాహనాలను బహూకరించారు. పూజాధికాలు నిర్వహించిన అనంతరం స్వామి, అమ్మవార్లకు శేష వాహనంపై, సాయంత్రం గరుడ వాహనంపై కోవెల ఉత్సవాన్ని నిర్వహించారు.

నేతాజీ విగ్రహం ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం: స్థానిక బోసుబొమ్మ సెంటర్ నందు పునఃప్రతిష్ఠించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆవిష్కరించారు. గతంలో బోసు బొమ్మ ఉన్న ప్రదేశంలో కూలీల విశ్రాంతి నిమిత్తం పరిమి సత్తిపండు వితరణతో ఏర్పాటు చేసిన షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.

వృద్ధ దంపతుల దీక్ష

జంగారెడ్డిగూడెం: తమకు న్యాయం చేయాలని కోరుతూ వృద్ధ దంపతులు శనివారం నిరాహార దీక్ష నిర్వహించారు. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న తమ బిల్డింగ్‌ను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని, స్థలం తమకు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వృద్ధ దంపతులు డీవీఎస్ఎస్ రామరాజు, రమాదేవి కోరారు. వారి దీక్షకు పలువురు మహిళలు సంఘీభావం తెలిపారు.

రెండోరోజూ ధర్నా

జంగారెడ్డిగూడెం: ఏపీ మెడికల్ కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా పిలుపులో భాగంగా శనివారం రెండోరోజు జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్లు, సెక్యూరిటీ సిబ్బంది స్థానిక హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూనపాముల విగ్నేష్ మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గత రెండు రోజులుగా విధులు నిర్వహిస్తూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతారని హెచ్చరించారు.

సంక్షేమ పాలనే జగన్ ధ్యేయం



బుట్టాయగూడెం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బాలరాజు, పార్టీ నేతలు



టి.నరసాపురం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



లింగపాలెం: సంక్షేమ సారథి వైఎస్ జగన్ పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

- మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- వాడవాడలా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

బుట్టాయగూడెం: అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం తపించే వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుట్టాయగూడెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరేటి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి బాలరాజు, పార్టీ కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ జగన్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిమిక్కులు, కుట్రలు, కుతంత్రాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీ రావు, ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, నాయకులు తాళ్లూరి ప్రసాద్, కోరం దుర్గారావు పాల్గొన్నారు. దొరమామిడిలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, సర్పంచ్ తెల్లం రాముడులు పుట్టిన రోజు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం అనాథగా జీవిస్తున్న నంభూరి అప్పల నాయుడు అనే వ్యక్తికి దుస్తులు పంపిణీ చేసి రూ.2000 నగదును సహాయంగా అందించారు. జీలుగుమిల్లి జగదాంబ సెంటర్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అనంతరం స్థానిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

కామవరపుకోటలో...

కామవరపుకోట: కామవరపుకోటలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, తడికలపూడిలో జెడ్పీటీసీ కడిమి రమేష్, కొండగూడెంలో సిరిశెట్టి సిద్ధిరాజు, వీరిశెట్టిగూడెంలో దేవరపల్లి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నానాది సాగర ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు శాఖ ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో యువకులు రక్త దానం చేశారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో...

కొయ్యలగూడెం: కొయ్యలగూడెంలో ఎంపీపీ గంజిమాల రామారావు, మండల, పట్టణ కన్వీనర్లు గొడ్డటి నాగేశ్వరరావు, సంకుకొండల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పౌష్టికాహార పంపిణీ చేశారు. గవరవరంలో మహానేత విగ్రహం వద్ద గ్రామ కన్వీనర్ చీమకుర్తి సత్యనారాయణ ఎంపీటీసీ బిరదగడ్ల రత్నకుమారిల ఆధ్వర్యంలో కేక కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీతంపేట ఎంపీపీ స్కూల్లో విద్యార్థులు తాము దాచుకున్న సొమ్ములతో కొనుగోలు చేసిన కేక్‌ను కట్ చేసి వైఎస్సార్‌సీసీ నేతలకు, అభిమానులకు పంచిపెట్టారు. బయ్యన్నగూడెంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు కేక్ కట్ చేశారు. యూత్ నాయకులు ఎం.అనిల్ కుమార్, టి.వినయ్‌ల ఆర్థిక సహాయంతో 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగపతిదేవిపేట, బోడిగూడెం, రాజవరం, పొంగుటూరు గ్రామాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సరిపల్లిలో అన్నసమారాధన నిర్వహించారు.

లింగపాలెంలో...

లింగపాలెం: లింగపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్ రావు ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి సోమిరెడ్డి, సర్పంచ్ తగరం హేమలత, పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత ముసునూరు వెంకటేశ్వరరావు, అన్నపనేని శాంతారావు, ధర్మాజీగూడెం మాజీ సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాద్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో...

టి.నరసాపురం: టి.నరసాపురంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల అర్పించి, అనంతరం కేక్‌ను కట్‌చేసి వేడుక నిర్వహించారు. ఏపుగుంట పంచాయతీ బొర్రిలేటిగూడెం, కృష్ణాపురంలో కేక్ కట్‌చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీను రాజు, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య, సర్పంచ్ మోదుగు సునంద, ఎంపీటీసీలు పాల్గొన్నారు. మక్కినవారిగూడెంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్టీ సెల్ వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురసం నిరీక్షణరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కురసం రవీంద్రబాబు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

కుక్కునూరులో...

కుక్కునూరు: కుక్కునూరులో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టె, పండ్లు అందజేశారు. వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, నాయకులు రావు వినోద్, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, రాయి రవి, జక్కం నాగేశ్వరరావు, మల్లెల చంటి నాయుడు పాల్గొన్నారు.

చింతలపూడిలో...

చింతలపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం చింతలపూడి మండలంలో అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద, మారుతీనగర్‌లోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, పార్టీ మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ జ్ఞానారెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, గోలి శరత్‌రెడ్డి, చిట్టిబాబు, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ప్రగడవరంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ భూపతి, పంచాయతీ ఉపాధ్యక్షుడు ఎస్ రమేష్ రెడ్డి, గోలి శరత్‌రెడ్డి, నరసింహారెడ్డి, గోలి సత్యన్నారాయణరెడ్డి (చిట్టిబాబు) పాల్గొన్నారు. యర్రంపల్లిలో పార్టీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి, వెంకటాద్రిగూడెంలో త్సల్లాబత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

పోలవరంలో...

పోలవరం రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌ను కట్‌చేశారు. పోలవరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. కోరసిక శ్రీను, పాడుం శ్యామ్, దత్తి రాంబాబు, వీర్నాల జాన్‌బాబు, అక్కాబత్తుల రాజు, ఎస్‌కే చాన్, దొంతల పోసి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమలతో పాటు సీహెచ్ పోతేపల్లి, రామన్నగూడెం, గొల్లగూడెం, పంగిడిగూడెం, సంద్రకుంట తదితర గ్రామాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. రాత్రి సంద్రకుంట, గొల్లగూడెం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి తానేటి వనిత పాల్గొని, కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు అందించారు. ద్వారకాతిరుమలలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, అచ్యుత ఏసుబాబు, మల్లెపూడి నాగమణి, పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు తదితరులున్నారు.

రానున్నది స్వర్ణయుగమే



జంగారెడ్డిగూడెం: శ్రీనివాసపురంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణం, మండలంలో వాడవాడలా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక చంద్రశేఖర మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు, రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరునెలల్లోనే కూటమి ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారన్నారు. త్వరలోనే మంచి రోజులు వస్తాయని, వైఎస్సార్ సీపీ శ్రేణులు కష్టపడితే రాబోయేది స్వర్ణయుగం అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్ చౌదరి, నాయకులు మేడవరపు విద్యాసాగర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాసరి తులసి రెడ్డి, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఏలూరు జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు అయినాల వెంకటరమణమూర్తి, ఉగం దుర్గాప్రసాద్, ఎల్వీఆర్, నేట్రు సుబ్బలక్ష్మి, మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు పాల్గొన్నారు. శ్రీనివాసపురంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



బుట్టాయగూడెం: జీలుగుమిల్లి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కామవరపుకోట: జననేత వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కొయ్యలగూడెం: వృద్ధాశ్రమంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం: సీతంపేట ఎంపీపీ స్కూల్లో నిర్వహిస్తున్న అన్నసమారాధన



చింతలపూడి: పార్టీ అధినేత వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



పోలవరం రూరల్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ద్వారకాతిరుమల: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు, పార్టీ నేతలు



కుక్కునూరు: రోగులకు రొట్టె, పండ్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు



చింతలపూడి చిల్డ్రన్స్ హోంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

చింతలపూడి: కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం చిల్డ్రన్స్‌హోంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాధ పిల్లలకు అన్నదానం చేశారు. పార్టీ మండల అధ్యక్షురాలు జానకిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారన్నారు. పార్టీని బలోపేతం చేసుకుని వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సీహెచ్ జ్ఞానారెడ్డి, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, కె.దినేష్ రెడ్డి,, పట్టణ కన్వీనర్ కె. నాగేశ్వరరావు, గోలి సత్యన్నారాయణరెడ్డి(చిట్టిబాబు), గోలి శరత్ రెడ్డి, ఎస్.రమేష్‌రెడ్డి, కె భూపతి, ఎస్‌ఎల్ నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చింతలపూడి: వైఎస్సార్ సీపీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, ప్రచార విభాగం జిల్లా అధక్షుడు సీహెచ్ జ్ఞానారెడ్డిలను పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అభినందించారు. శనివారం చింతలపూడిలో జరిగిన కార్యక్రమంలో వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

చిన్నారి వైద్యానికి సాయం



చిన్నారి వైద్యానికి రూ.1,45,000 అందిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: చిన్నారి వైద్యానికి సాయం అందించి మానవత్వం చాటుకున్నారు ఏహెచ్‌ఓ ఫౌండేషన్ సభ్యులు. శనివారం చిన్నారి తల్లితండ్రులకు రూ.1,45,000 అందజేశారు. మండలంలోని అప్పలరాజుగూడెంకు చెందిన దేవి సాయి అనే 13 నెలల చిన్నారి ప్రమాదవశాత్తు ఉడుకుతున్న అన్నంలో చేతులు పెట్టింది. దీంతో వేళ్లు కాలిపోవడంతో మెరుగైన వైద్యం కోసం చిన్నారి తల్లితండ్రులు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. రోజు కూలీ చేసుకుని జీవించే చిన్నారి తల్లిదండ్రులు, వైద్యానికి ప్రతి రోజు రూ.15 వేలు ఖర్చు అవుతుండటంతో ఇబ్బందులు పడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న ఏహెచ్‌ఓ ఫౌండేషన్ సభ్యులు స్పందించి సహాయాన్ని అందించారు. సాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్సైజ్ దాడులు

టి.నరసాపురం: మండలంలోని శనివారం ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. వెలగపాడు గ్రామంలో దాడులు నిర్వహించి 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, బొడ్డు రమేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అదే గ్రామంలో తుట్టి వెంకటేశ్వరరావు నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు.

దురలవాట్లకు దూరంగా ఉండాలి

పోలవరం రూరల్: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.శ్రీనివాసులు అన్నారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మాదక ద్రవ్యాల నిషేధం, సారా, ఇతర మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దురలవాట్ల వల్ల మానసికంగా, శారీరికంగా తీవ్ర నష్టాలకు గురవుతారని, కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

చింతలపూడి: పార్లమెంట్ లో డా.బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని మాలల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ మాల మహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు వర్ధంతి సందర్భంగా శనివారం చింతలపూడి పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాలల జేఏసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాలల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త కరుణశ్రీ

బుట్టాయగూడెం: మండలంలోని కేఆర్‌పురంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం(వెంకట్రామన్నగూడెం) ఆధ్వర్యంలో జీడిమామిడి తోటల్లో సమగ్ర సస్యరక్షణపై శనివారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ. కరుణశ్రీ, డాక్టర్ విజయలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త, విస్తీర్ణ శాస్త్రవేత్త డాక్టర్ వి.దీప్తి జీడిమామిడిలో సేంద్రియ వ్యవసాయ సాగు విధానాల గురించి గిరిజన రైతులకు అవగాహన కలిగించారు. సమగ్ర పోషక యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల యాజమాన్యం, జీడిమామిడిలో నవధాన్యాల వాడకంపై వివరించారు. అదేవిధంగా జీడిమామిడి పూత కాలంలో చేయాల్సిన పనులను వివరించారు. మండలంలోని బండార్లగూడెంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న జీడిమామిడి తోటలను సందర్శించి చేపట్టాల్సిన యాజమాన్యాలను వివరించారు. కార్యక్రమంలో సాధికారిత సంస్థ ప్రతినిధి డాక్టర్ నీరజ, శ్రీసత్య, రైతులు వెంకటేశ్వరరావు, కుమార్ బాబు, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేసిన మానవత సభ్యులు

కొయ్యలగూడెం: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరింపూడి బాలిక ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల సమయంలో ఎదురయ్యే సవాళ్లు, ఒత్తిడిని అధిగమించడం వంటి అంశాల గురించి మానవత సీనియర్ సభ్యులచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను మానవత సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మాటూరి సుధీర్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కెరీర్ కమిటీ గైడెన్స్ చైర్‌పర్సన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి, కమిటీ డైరెక్టర్లు కొత్త సత్యనారాయణ మూర్తి, కఠారి శారదా దేవి, సెక్రటరీ కంభంపాటి సాయి, కోశాధికారి మెటమర్రి ఉమామహేశ్వరరావు, వెత్సా స్వామి, మట్టా త్రిపుర సుందరి దేవి, పాల్గొన్నారు.

హైస్కూల్‌లో ధ్యానంపై అవగాహన

చింతలపూడి: అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రగడవరం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ ఆధ్వర్యంలో ధ్యానంపై శిక్షణ నిర్వహించారు. శ్రీ శ్రీ రవి శంకర్ గురుదేవ శిష్యులు విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కలిగించారు. ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సభ్యులు పాల్గొన్నారు.